ప్రజాజ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 11 | మే | 2024 | పేజీలు : 5



## ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు



4లో

# ప్రచార పర్వానికి తెర...





# ప్రలోభాలు షురూ...!



2 లో

- మరికొన్ని గంటల్లో మూగబోనున్న మైకులు
- పల్లెల్లో విద్యుత్ సరఫరా ఆపేసి మరీ నగదు పంపిణీకి ఏర్పాట్లు
- గతానికి భిన్నంగా ప్రలోభాలకు తెరలేపిన పార్టీలు
- ఎన్నికల్లో అక్రమాలపై సి -విజిల్ యాప్ లో ఫిర్యాదు చేయవచ్చు....

■ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి

పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి మరికొన్ని గంటల్లో తెరపడనుంది. శనివారం సాయంత్రం తర్వాత మైకులు మూగబోనున్నాయి. ప్రచార పర్వానికి తెరపడనున్న నేపథ్యంలో అన్ని పార్టీలు ప్రలోభాల పర్వంపై దృష్టి సారించి సర్వం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. నమ్మిన కార్యకర్తల ద్వారా ఇంటింటికీ నగదును చేర్చేందుకు సన్నాహాలు ముమ్మరం చేశాయి. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే పలు ఏజెన్సీ గ్రామాలతో పాటు పట్టణాలలోని కాలనీలో కొన్ని ఏరియాలలో నగదు పంపిణీ పూర్తయినట్టు సమాచారం. మిగిలిన కొన్ని కేంద్రాల్లో నేటి రాత్రికి రేపు రాత్రికి నగదును పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు. కొన్ని కొన్ని చోట్ల అధికార పార్టీ అభ్యర్థులు కాస్త ఎక్కువగా ప్రతిపక్ష పార్టీల నాయకులు కొంచెం తక్కువగా ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. కొన్ని గ్రామాలలో అయితే విద్యుత్ సరఫరా ఆపివేసి మరి చీకట్లో నగదును పంపిణీ చేశారు. పోలింగ్కు ఒక్కరోజే మిగిలి ఉండడంతో ఓటర్ లను ప్రలోభాలకు గురి చేసేందుకు అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు తీవ్రంగా కృషి చేస్తున్నారు.

# పకడ్బందీగా... పోలింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలి

- పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుంచి ఎన్నికల ప్రచారం నిలిపివేయాలి
- ఈవీఎం యంత్రాల తరలింపుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి
- లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి



*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 10, ప్రజాజ్యోతి*

శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు లోక్ సభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు శుక్రవారం ముగిసినందున పార్లమెంటు నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ లను ఎక్స్ చెంజ్ చేసుకొని, మే 12 నాటికి ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి నుంచి జారీ చేసిన పోస్టల్ బ్యాలెట్, నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాల రిపోర్ట్ అందజేయాలని, పోస్టల్ ఓట్ల నమోదు సంబంధిత సమాచారం వివిధ రాజకీయ పక్షాలకు తెలియ జేయాలని, పోస్టల్ బ్యాలెట్ లను పార్లమెంటు నియోజకవర్గం కౌంటింగ్ కేంద్రాల స్ట్రాంగ్ రూములకు కట్టుదిట్టంగా తరలించి భద్రపర్చాలని అన్నారు. ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుందని, సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు వార్త పత్రికలలో జారీ చేసే ప్రకటనలకు తప్పని సరిగా జిల్లా ఎంసిఎంసి కమిటీ ఆమోదం తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయం ముగిసిన తరువాత ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని, వాటిపై సీ విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్

మిగతా 2 లో..

# చినుకు పడితే చిత్తడే...!

-అధ్వానంగా రోడ్లు - రోడ్లపైకి వస్తున్న వర్షపు నీరు

-సమస్య పరిష్కారం అయ్యేనా



**టేకులపల్లి, మే 10, ప్రజాజ్యోతి:** మండలంలోని ఎస్సీ కాలనీలో వర్షం పడితే చిత్తడే అన్న చందంగా ఉంటుంది ఆ రోడ్డు పరిస్థితి. నీరు పేరుకుపోవడం వల్ల ఎస్సీ కాలనీ ప్రజలు రోగాల బారిన పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చి మీకు అది చేస్తాం... ఇది చేస్తామని ప్రగల్భాలు, లేనిపోని వాగ్దానాలు చేసి ఓట్లు వేశాక ప్రజలను వారు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకున్న నాథుడే కరువయ్యారనేది వాస్తవం. ఓట్లతో గెలిచి గద్దెనెక్కిన తరువాత అటువైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కనీసం ఇండ్ల మధ్యలో ఉన్న డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను సైతం తొలగించకపోవడం వల్ల వర్షం వస్తే నీరు అంత రోడ్డు పైకి వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నిసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు తమ సమస్యలను తెలియజేసినప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదని ఎస్సీ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా చొరవ చూపి మా రోడ్ల పరిస్థితిని ఇబ్బందికరంగా ఉండడం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని కోరుతున్నారు.

# ప్రచార పర్వానికి తెర...
# ప్రలోభాలు షురూ...

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే10, ప్రజాజ్యోతి**

### కొత్త సాంప్రదాయానికి తెరలేపిన నాయకులు...

గతంలో ఎన్నికల సమయంలో ప్రచారం ముగిసిన తర్వాత ముందు రోజు ఎన్నికలకు ముందు రోజు నాయకులు ప్రలోభాలకు తెరలేపి నగదు పంపిణీ నిర్వహించేవారు కానీ గత సాంప్రదాయానికి భిన్నంగా ఈసారి ఎన్నికలలో వీలైనంత ముందుగానే ఓటర్ లకు నగదు చేర్చేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించి మరి పంపకాలను మొదలుపెట్టారు. పోలీసులతో పాటు ప్రత్యర్థుల నిఘా కూడా పెరుగుతుందని భావించి ముందుగానే ఓటర్లకు నగదును చేర్చారు. నగదు కంపెనీకి ప్రతి వీధికి ఒక ఇన్చార్జిని ప్రధాన పార్టీల అభ్యర్థులు నియమించుకున్నట్లు తెలుస్తుంది.



### సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు

సి విజిల్ యాప్ ద్వారా ప్రతి పౌరుడు తన ముందు జరిగే ఎన్నికల ఉల్లంఘనలు, అక్రమాలపై నేరుగా ఫిర్యాదు చేయొచ్చని అధికారులు సూచిస్తున్నారు. ఓటర్లను మభ్య పెట్టేందుకు రాజకీయ పార్టీలు, నేతలు, ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు అక్రమంగా నగదు, మద్యం ఇతర వస్తువులు పంపిణీ చేయడం ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించడమేనని, అభ్యర్థుల దుష్ప్రవర్తనపై సైతం ఫిర్యాదు చేయవచ్చన్నారు. అక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వీడియో లను తీసి సీ విజిల్ యాప్ లో అప్లోడ్ చేస్తే ఎన్నికల అధికారులకు చేరి 100 నిమిషాల్లోనే ఎన్నికల సంఘం, అధికారులు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటార న్నారు. జిపిఎస్ ద్వారా ఫిర్యాదు చేసిన లోకేషన్ ను ఎన్నికల సంఘం అధికా రులు ట్రాక్ చేసి ఆ లోకేషన్ నుంచి డిస్టిక్ కంట్రోల్ రూమ్ కి ఫిర్యాదులు వెళ్తాయన్నారు. వెంటనే దగ్గరలో ఉండే ఎన్నికల బృందాలకు సంబంధిత అధికారులు, ప్రత్యేక అధికారులు బృందంతో సహా రంగం లోకి దిగి అక్రమాలను అడ్డుకుంటాం న్నారు. ఎన్నికల్లో జరిగే అక్రమాలపై ఫిర్యాదులు చేసే వారిపై ఆయా పార్టీ లు అభ్యర్థులు ఎలాంటి దాడులు చేయకుండా ఫిర్యాదు చేసిన వారి వివరాలను ఎన్నికల సంఘం అధికా రులు గోప్యంగా ఉంచుతారన్నారు.

# పకడ్బందీగా పోలింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలి





(మొదటి పేజీ తరువాయి)

ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ సమయం సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలలో తనిఖీలు ముమ్మరం చేయాలని, ముఖ్యమైన కూడలీ లలో, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేయాలని అధికారు లకు సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఉంచాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి అవసరమైన వసతులు కల్పించాలని, పోలింగ్ బృందాలకు పోలింగ్ సామాగ్రి అందజేసి వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు మే 12 సాయంత్రం నాటికి చేరుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మహిళా, దివ్యాంగుల, మోడల్ , యూత్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహిం చాలని, మాక్ పోల్ అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, ప్రతి 2 గంటల కు పోలింగ్ శాతం వివరాల నివేదికను సమర్పించాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల వెబ్ క్యాస్టింగ్, సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సెక్టార్ అధికారులు రిజర్వ్ ఈవీఎం యంత్రాలతో సన్నద్ధంగా ఉండాలని, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ సమయంలో ఈవీఎం యంత్రాలు మరమ్మత్తుకు గురైతే వెంటనే రీప్లేస్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఉండాలని అన్నారు. పోలింగ్ కంటే ముందు ప్రతి ఓటర్ వద్ద తప్పనిసరిగా ఓటర్ సమాచార స్లిప్ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలింగ్ ముగిసిన తర్వాత సంబంధిత నివేదికలు తయారుచేసి పోలింగ్ సామాగ్రితో రిసెప్షన్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. పోలింగ్ అనంతరం రిసెప్షన్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ వరకు ఈవీఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో ఈవిఎం యంత్రాలను భద్రపరిచి సీల్ చేయాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన నివేదికలను సకాలంలో సమర్థవం తంగా సమర్పించా లని, రిపోర్టింగ్ సమయంలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వవద్దని అన్నారు. లివీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులతో మాట్లాడుతూ,లి ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం నిర్వహించే మాక్ పోల్ నివేదిక, ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నివేదికలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిసెప్షన్ కేంద్రం నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూములకు పోలింగ్ ఈవీఎం యంత్రాలు తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన మేర హమాలీ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారు లకు సూచించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన టేబుల్లు ఏర్పాటు చేయాలని, ప్రతి టేబుల్ వద్ద పోలింగ్ కేంద్రాల వివరాలు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. సెక్టార్ అధికారుల వద్ద ఉన్న ఈవీఎం యంత్రాలు ఎట్టి పరిస్థితులలో వాహనంలో నుంచి బయటకు తీయవద్దని, పోలింగ్ కేంద్రంలో ఈవీఎం యంత్రాలు మరమత్తుకు గురైనప్పుడు మాత్రమే సెక్టార్ అధికారులు ఈవీఎం యంత్రాలను రీప్లేస్ చేయాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు ఈవిఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారులు మధు, దామోదర్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్ మరియు సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ దాని మిత్రపక్షాలను చిత్తుచిత్తుగా ఓడించండి



**జూలూరుపాడు, మే 9, ప్రజాజ్యోతి**

పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి దాని మిత్రపక్షాలను చిత్తుచిత్తుగా ఓడించాలని, ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ యఫ్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు కోరారు. జూలూరుపాడు లో శుక్రవారం కార్మికులతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించిన అనంతరం గోపాలరావు మాటాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఉరితాడు వేసే నల్లచట్టాలను తీసకోచ్చిందని,కార్మికుల హక్కులు కాలరాసెందుకు లేబర్ కోడ్ లను అమలు చేయుటకు పూనుకొన్నదని విమర్శించారు. బిజెపి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి తిరిగి డబ్బు ధనం, మతం పేరుతో ప్రజలను ప్రలోభాలకు గురిచేసి మరోసారి అధికారంలో రావడం కోసం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. దేశంలో అట్టడుగు ఉన్న పేదల హక్కులను కాలరాయడం కోసం రాజ్యాంగాన్ని మార్చి వేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని, ఆదివాసులు, పేదల హక్కులను చట్టాలను రిజర్వేషన్లను రద్దు చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని ఆవెదన వ్యక్తం చేసారు. బిజెపి అధికారంలోకి వచ్చినంక పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ నిత్యవసర ధరలు విపరీతంగా పెంచి పేదలపై భారం మోపటమే కాకుండా, దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలు అన్నిటిని కారు చౌకగా పెట్టుబడిదారీ వర్గానికి అమ్మారని, కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతారని, ఇటువంటి విషయాలను ప్రశ్నించే వ్యక్తులను మేధావులను ఇతర వరాలను అణిచివేస్తున్నారని, జైలుకు పంపుతున్నారని సంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్మార్గమైన బిజెపి పార్టీని, దాని మిత్రపక్షాలను చిత్తుచిత్తుగా ఓడించి మట్టి కర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ యఫ్ టి యు మండల కన్వీనర్ రాయల సిద్దం, చంటి, గోపి, సాహెబ్ లచ్మయ్య, పాల్గొన్నారు.

# ఫాసిస్ట్ బీజేపీని ఓడించి ఇండియా కూటమిని గెలిపించండి

## - మండల కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

**జూలూరుపాడు, మే 10, ప్రజాజ్యోతి:**




సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా ప్రజాప్రంధా పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారం గుండ్లరేవు, నర్సాపురం వీరభద్రపురం, పాపకొల్లు, జడల చింత గ్రామాల్లో కరపత్రాలు పంచుతూ , ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా పార్టీ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ, మండల కార్యదర్శి భానోత్ ధర్మ పాల్గొని మాట్లాడుతూ దేశంలో బిజెపి పార్టీ గతంలో అధికారంలో రాకముందు ప్రతి పేదవారి జీరో ఎకౌంట్లో 15 లక్షలు సంవత్సరానికి ,కోటి ఉద్యోగాలు కల్పిస్తామని ,చెప్పి అధికారంలోకి వచ్చాక వారి వాగ్దానాలు నేటిపై రాతలు గాని మారాయని అన్నారు. తాటి పండు పడ్డా చంద ముగా పెట్రోల్ డీజిల్ 100 గ్యాస్ విద్యుత్ ధరలు పెంచి పేదలపై వినలేని భారాన్ని మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవే కాకుండా భారతదేశం లో ఉన్నటు వంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఎల్ఐసి ని ఆర్టీసీ విద్యుత్ రైల్వే లాంటి సమస్యలను కారు చవకగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం అత్యంత దుర్మా ర్గమైన చర్యాన్ని దుయపట్టారు. వీటికి వ్యతిరేకంగా పోరాటాలు చేసే ప్రశ్నించే వ్యక్తులపై మేధావులపై పాత్రికేయులపై దాడులు చేయడం అక్రమ కేసులు బనాయించడం జైలుకు పంపడం అత్యంత అప్రకటిత ఎమర్జెన్సీ ని మరిపించేలా వీరి విధానం ఉందని రాబోయే కాలంలో మరోసారి గెలిస్తే మత కల్లోలాలు కుల కొట్లాటలు నిర్బంధాలు తప్ప దేశంలో మిగిలేది ఏమీ లేదని అన్నారు భారత రాజ్యాంగాన్ని అనేకమంది త్యాగధనులు వ్రాసి పేద ప్రజలకు హక్కులు కల్పిస్తే అటువంటి రాజ్యాంగాన్ని రద్దు చేసే దుర్మార్గమైన ఆలోచన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా భారత ప్రజలు ఆలోచన చేసి బిజెపి పాసిస్టు విధానాలను మోసపు విధానాలను వ్యతిరేకిస్తూ ఇండియా కూటమిని ఈ ఎన్నికల్లో గెలిపించి బిజెపి దాని అనుబంధ సంఘాలను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధనవంత్ రావ్ నరేష్ ,వీరు కోటియా ,బాలు బాబు , రుసుమల్ ,వీరభద్రం నరసింహారావు లక్ష్మి కైలా తదితరులు పాల్గొన్నారు .

# మోకాళ్ళ మురళీకృష్ణను గెలిపించాలని కోరుతూ రోడ్ షో




**మణుగూరు రూరల్, మే 10, ప్రజాజ్యోతి:**

మహాభూబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ కుండ గుర్తును గెలిపించాలని కోరుతూ మణుగూరులో రోడ్ షో నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ మార్కెట్ సెంటర్ అంబేద్కర్ సెంటర్లలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఎన్నికల పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ సభ్యులు గౌని నాగేశ్వరరావు భానోత్ ఉక్లా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్స్ సాదినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు,ఎంపీ అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణ లు మాట్లాడుతూ ఈసారి జరిగే 18వ పార్లమెంటరీ ఎన్నికలు చాలా ప్రాముఖ్యత కోరుకున్నవి ఇప్పటికే హిందూ పాసింజం ముందుకు నెట్టబడిందని దీనితో దేశంలో కుల మతాల మధ్య చిచ్చులు పెట్టి ప్రజలని విభజించు పాలించు అనే విధంగా ఈ పాలకవర్గాలు తీసుకువచ్చాయని వారన్నారు. ఈ పదేళ్ల కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 44 లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి రైతుల పట్ల నల్ల రైతు చట్టాలను చేసుకోవచ్చు ఆదివాసి ప్రజల్ని అడవుల నుంచి గెట్టివేయడం కోసం నూతన అటవీ సంరక్షణ నియమాలను 2022 పేరుతో తీసుకువచ్చింది. ప్రశ్నించే గొంతులను నిడదీసే లీడర్లను అక్రమ కేసులు పెట్టి పిడి, ఉపా లాంటి కేసులని నమోదు చేపించి అక్రమ అరెస్టు చేయించి జైలలో నిర్బంధించిన చరిత్ర నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఉంది అని గుర్తు చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మణిపూర్ లో అల్లర్లు సృష్టించి మహిళలను అర్ధనగ్నంగా నిలబెట్టిందని, అడవి సంపద కోసం ఆదివాసి పల్లెల్లో కులమతాల చిచ్చులు పెట్టి అడవిలో నుండి బయటకు పంపుతుందని 89 రకాల కనీస సంపద కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీతో చేతులు కలిపి కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ పరిచి అడవి సంపదను దోచిపెడుతుందని వారు అన్నారు. మేధావులను కవులను రచయితలను విప్లవకారులని ప్రశ్నించే గొంతుకులని పిడి ఉపా కేసుల పేరుతో అక్రమంగా కేసులు నమోదు చేసి జైలులో నిర్బంధించిన చరిత్ర ఉందని వారన్నారు. 90 కోట్ల మంది ప్రజలు ఇంకా రేషన్ బియ్యం తింటున్నారంటే 70 సంవత్సరాల భారతదేశంలో పేదరికం ఇంకా ఎంత అడుగున ఉందో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని వారు అన్నారు. మరోపక్క పది శాతం మంది అందులో ఇద్దరు ఆదాని అంబానీలు రోజుకు 1600 కోట్ల సంపాదిస్తున్నారంటే ఏది అభివృద్ధో ఒక్కసారి ఈ పాలకుల అర్థం చేసుకోవాలని వారు అన్నారు. వజ్రోత్సవాల పేరుతో ఇంటికో జండా ఎగరేసిన ఈ ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయకుండా ప్రజలను ఇంకా బానిస వర్గంగా మార్చుతుందని వారు అన్నారు. అందుకే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పేద మధ్యతరగతి ప్రజల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని 11 లక్షల ఎకరాల పోడు భూముని కొట్టించి ప్రజలకు పంచి పెట్టిందని విద్యా వైద్యం కోసం అనేక ఉద్యమాలు చేసి సాధించి పెట్టిందని అలాంటి పార్టీ ఎన్నికల్లో పోటీల్లో నిలబడిందని వారి గుర్తు కుండ గుర్తుపై ఓటేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గౌని నాగేశ్వరావు బానోతు ఊక్లా ఎల్ రవి పావురాల లాలయ్య అరెంపుల రాజేష్ సురేష రమేశ్, ప్రణయ్ పిడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమా పెదగాని ఆదిలక్ష్మి రాధా విజయలక్ష్మి,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలను కాపాడిన రక్షకభటుడు

## - సమయస్ఫూర్తితో స్పందించిన పోలీస్



**అశ్వారావుపేట, మే 10, ప్రజాజ్యోతి:**

సమయస్ఫూర్తితో స్పందించిన కానిస్టేబుల్ ఓ వ్యక్తి ప్రాణాలను సంఘటన అశ్వారావుపేటలో చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళితే పట్టణంలోని నంద మూరి కాలనీలో శుక్రవారం కుటుంబ కలహాలు నేపథ్యంలో గుజరాతి రాహు ల్ (43) అనే వ్యక్తి భార్యపై కోపంతో పెట్రోల్ పోసుకొని నిప్పంటించు కున్నారు. అదే సమయంలో పోలీస్ పెట్రోలింగ్ చేస్తూ అటువైపుగా వెళుతున్న కానిస్టేబుల్ సోమవారం మనోజ్ కుమార్ జరిగిన సంఘటన చూసి సమయ స్ఫూర్తితో స్పందించి ఇసుక, మట్టి చల్లి మంటలను అదుపులోకి తీసుకొ చ్చాడు. కాలినగాయలతో ఉన్న బాధితుడ్ని స్థానికుల సహాయంతో వెంటనే అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందిం చారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బాధితులని గుంటూరు తరలిం చారు. సమయస్ఫూర్తితో స్పందించి ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ సోమవారపు మనోజ్ కుమార్‌ను పలువురు అభినందిస్తున్నారు.

# దశదినకర్మకు హాజరైన సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి



**జూలూరుపాడు, మే 10, ప్రజా జ్యోతి**

జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దోండపాటి వాసు నాయనమ్మ వెంకట నరసమ్మ శుక్రవారం జరిగిన దశదినకర్మకు జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి హాజరయ్యారు. వెంకటనరసమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మధుసూదన్ రావు కాంగ్రెస్ పార్టీ ఓబిసి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్, అల్లడి లింగారావు, వందనపు సత్యనారాయణ , ముత్తినేని గోపి, గోసి రామకృష్ణ , పాతర్లపాటి సతీష్ , మిరియాల కిరణ్ ,ఎస్కే మైబు , మాదుగుల నాగరాజు, కాసులు, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు .

# ఫ్లయింగ్ స్క్వాడ్ టీం విస్తృత తనిఖీలు



**బూర్గంపహాడ్, మే 10, ప్రజాజ్యోతి:**

బూర్గంపహాడ్, అశ్వపురం మండలాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం (బృంధం) విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక పట్టణంలో తనిఖీ అధికారి డాక్టర్ రవీందర్ బృందం వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అనుమాన స్పద వ్యక్తుల వద్ద సైతం తనిఖీ చేసి వారి వివరాలు సేకరిస్తున్నారు. ఈ రెండు మండలాల్లో మూడు బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులకు టీఎమ్మార్పీఎస్ సహకారం



**ఇల్లందు, మే 10, ప్రజాజ్యోతి:**

పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం, మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులైన రామసహాయం రఘురాం రెడ్డి, పోరిక బలరాం నాయక్ ల గెలుపు కోసం టియంఆర్పిఎస్ సహకారం అందిస్తుందని టియంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు, మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్, దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ తెలిపారు. శుక్రవారం టియంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ ఆదేశాల మేరకు పట్టణంలోని 16వ వార్డులో జరిగిన టియంఆర్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉపకలాల ప్రజలు బలరాం నాయక్, రఘురాం రెడ్డిల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమని, భావించిన తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటరీ ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో టియంఆర్పిఎస్ జిల్లా నాయకులు రాచపల్లి చంద్రశేఖర్ మాదిగ, నాయకులు తిప్పారపు ముత్తయ్య మాదిగ, తాళ్ల శివ మాదిగ, ఆదేర్ల ప్రసాద్ మాదిగ, కొండూరి రామకృష్ణ మాదిగ, తిప్పారపు ప్రసాద్ మాదిగ, గొల్లమందల అప్పారావు మాదిగ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రాభివృద్ధి

**- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**పాల్వంచ, మే 10, ప్రజాజ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ఆరు గారంటీలలో ఐదింటిని నెరవేర్చిన ఘనత రేవంత్ రెడ్డి కే దక్కిందని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కొత్వాల పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురంలో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. కొత్వాల మాట్లాడుతూ..అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామాసహాయం రఘు రామిరెడ్డి ని గెలిపించాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జడ్పీటీసీ ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, మాజీ సర్పంచ్ బానోత్ అనిత, నాయకులు కొండం పుల్లయ్య, బాధర్ల జోషి, నందా నాయక్, షణ్ముఖ చారి, చారి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వాహనం తనిఖీ



**టేకులపల్లి, మే 10, ప్రజాజ్యోతి:**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని బొమ్మనపల్లి, కారుకొండ రామవరం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం బిఆర్ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత వాహనాన్ని చెక్ పోస్ట్ అధికారి జి. రవి ఆధ్వర్యంలో పోలీస్, సిఆర్పిఎఫ్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీకి మాలోత్ కవిత పూర్తిగా సహకరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రమణ, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 10, ప్రజాజ్యోతి:**



లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ నందు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ నెల 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కునేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావ రణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతు న్నామని అన్నారు. ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పోలీసుల ఆధ్వర్యం లో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మద్యం, నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపె డుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో సుమారుగా అధికారులు,సిబ్బంది కలిసి మొత్తం 200 మంది పాల్గొన్నారు. ట్రైనీ ఏఎస్పి విక్రాంత్ సింగ్, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, పా ల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, సిఆర్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ రాజు మరియు సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపితేనే దేశ మనుగడ

**టేకులపల్లి, మే 10, ప్రజాజ్యోతి:**

దేశంలో ప్రజా, కార్మిక, కర్షక ప్రత్యేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపితేనే దేశ మనుగడ సాధ్యమవుతుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మూడోసారి ప్రధానమంత్రి కావాలని నరేంద్ర మోడీ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గత ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం హామీలను విస్మరించిందని విమర్శించారు. చందన్ ఖాతాలో రూ. 15 లక్షల జమ చేసామని, సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని, నల్లధనాన్ని వెలికి తీస్తామని భారతదేశానికి అచ్చేదిన్ తీసుకొస్తామని అనేక వందనాలు చేసి ఏ ఒక్కటి అమలు చేయలేదని గుర్తు చేశారు. నేడు నరేంద్ర మోడీ అధికారంలోకి రావడం కోసం దేవుడు, కులం పేరుతో ముందుకొస్తున్నాడని, దీనిని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు అలోచించి ఓటు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల కోసం, భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాటం చేసే సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ మురళి కృష్ణ కుండ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, నాయకులు జి. రామచందర్, ఏ. నరసింహారావు, మేకల వినోద్, రాయండ్ల కోటిలింగం తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం



**పాల్వంచ, మే 10, ప్రజాజ్యోతి:**

ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పాల్వంచలో కాంగ్రెస్ నేతలు శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిపల్లి మనోహర్ వేరు వేరు బృందాలుగా తిరిగి ఎన్నికల ప్రచారాన్ని విస్తృతం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్వంచ విద్యుత్ కలాభారతి క్రీడా మైదానంలో మార్నింగ్ వాకర్స్ ను కలిసి పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఓట్లను అభ్యర్థించారు. అదేవిధంగా పాల్వంచ పట్టణ పరిధి గట్టాయిగూడెం 7వ వార్డులో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిపల్లి మనోహర్ లు వారి వారి అనుచరులతో విస్తృతంగా పర్యటించి ఓటర్లను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు.




# సీపీ భాట దళ కమాండర్‌కు జైలు శిక్ష

**ఇల్లందు, మే 10, ప్రజాజ్యోతి:**

2018లో సీపీ భాట అజ్ఞాత దళ కమండర్ భోగి భద్రయ్య కేసులో శుక్రవారం ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి 3 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 10 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. 2018లో అప్పటి కొమరారం యస్ఐ ప్రవీణ్ కుమార్ కొమరారంలోని భగత్ సింగ్ సెంటర్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా భోగి భద్రయ్య ఆటో దిగి పారిపోతుండగా అతనిని పట్టుకొని తనిఖీ చేయగా ఒక రివాల్వర్ దొరికింది. అతనిని విచారించగా సీపీ బాట దళ కామాండర్ గా పని చేస్తున్నానని, కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులను బెదిరించి డబ్బులు వసూలు చేసేవాడినని తెలుపడంతో అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశ పెట్టడం జరిగింది. కోర్టులో సాక్షుల విచారణ అనంతరం ఇల్లందు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కీర్తి చంద్రిక రెడ్డి పై విదంగా తీర్పు ఇవ్వడం జరిగింది. నేరస్తుడికి శిక్ష పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శ్రీనివాస్, రచిత, గుండాల సీఐలు రవీందర్, దారం సురేష్, యస్ఐ ప్రవీణ్ కుమార్, సోమేశ్వర్, కోర్టు కానిస్టేబుల్ రామారావు లను జిల్లా ఎస్పి బి. రోహిత్ రాజ్ అభినందించారు.

# గురుకులం బాయ్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నకుమారిని సస్పెండ్ చేయాలి





**మణుగూరు రూరల్, మే 10, ప్రజాజ్యోతి**

విద్యార్థులకు భోజనం నాణ్యతతో పెట్టకుండా అన్నంలో పురుగులు వచ్చిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మెట్టగూడెం గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నకుమారి ని సస్పెండ్ చేయాలని పిడియస్యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృధ్వీ జిల్లా నాయకులు మునిగేలా శివ ప్రశాంత్ డిమాండ్ చేశారు.

గురువారం కళాశాల విద్యార్థులు నాణ్యమైన భోజనాన్ని అందిం చాలని, కళాశాల ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలని పి డి యస్ యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ గత రెండు నెలలుగా విద్యార్థులకు సరైన భోజనం అందించకుండా విద్యార్థులకు రావాల్సిన సీజనల్ ఫ్రూట్స్, బిస్కెట్స్, ఎగ్స్, విద్యార్థులకు ఇవ్వకుండా మాయం చేస్తూ అడిగిన విద్యార్థులను కక్షపూరితంగా టార్గెట్ చేసి బెదిరింపులకు గురి చేయడం, కళాశాల సిబ్బందితో విద్యార్థులపై ఒత్తిడి చేపించి విద్యార్థులను టీసీలు ఇచ్చి ఇంటికి పంపించే విధంగా గిరిజన విద్యార్థుల పట్ల ప్రిన్సిపాల్ ఇంత కక్షపూరితంగా వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కళాశాలకు రెగ్యులర్ గా హాజరు కాకపోవడమే కాకుండా ఫుడ్ ఇంచార్జీ లను నియమించి వారి పని విధానంతో సరైన పరిశీలన లేకపోవడం వలన విద్యార్థులకు నాణ్యమైన ఫుడ్ అందకపోవడం వలన తీవ్రమైన ఎండల సమయంలో విద్యార్థులకు కడుపునొప్పి, విరోచనాలు కావడం వలన డిగ్రీ పరీక్షలు సరిగా రాయలేని పరిస్థితి ఏర్పడింద ని వారు అన్నారు. ప్రిన్సిపాల్ సరైన అడ్మినిస్ట్రేషన్ లేకపోవడంతో సీనియర్ విద్యార్థులు కొంతమంది జూనియర్ విద్యార్థులపై ర్యాగింగ్ కు పాల్పడడం సీనియర్ విద్యార్థులకు ప్రిన్సిపాల్ మద్దతు పలుకుతూ వారిని ప్రోత్సహించడంతో విద్యార్థుల మధ్య రెండు బృందాలుగా ఏర్పడి కళాశాలలో ఘర్షణ వాతావరణం ఏర్పడే విధంగా ప్రిన్సిపాల్ వ్యవహార శైలి ఉందని వారు అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ కళాశాలపై పర్యవేక్షించి జరుగుతున్న పరిణామాల పట్ల పరిశీలన చేసి కళాశాల ప్రిన్సిపాల్ ను స్పెండ్ చేసి వివాదానికి పాల్పడుతున్న కొంతమంది అధ్యాపకులను సైతం కళాశాల నుండి మార్చి కళాశాలలో విద్యార్థులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# ముమ్మరంగా మలేరియా పై సర్వే

## - సమస్యాత్మక గ్రామాలను జల్లెడపడుతున్న వైద్య సిబ్బంది





**అశ్వారావుపేట, మే 10, ప్రజాజ్యోతి:**

మలేరియా ప్రభావిత గ్రామాలలో సామూహిక రక్త నమోనాల సేకరణ ముమ్మారంగా జరుగుతోంది. వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాందాస్ ఆధ్వర్యంలో పీహెచ్సీ పరిధిలోని మలేరియా ప్రభావిత గ్రామాలైన పెద్దమిద్ది ,ఉడుముల బండ, రాళ్లవాగు గ్రామాలలో మాస్ స్క్రీనింగ్ చేపట్టారు. మొత్తం 236 రక్త నమోనాలను సేకరించి పరీక్షలు నిర్వహించగా ఎవరికి మలేరియా నిర్ధారణ కాలేదు అనంతరం డాక్టర్ రామదాస్ తమ సిబ్బందితో వైద్యశిబిరం నిర్వహించి 35 మందికి చిరు వ్యాధులకి చికిత్స అందించారు. ఈ సందర్భంగా రామదాస్ మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రజలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఉదయం ,సాయంకాలం పనులు చూసుకోవాలని అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్న సమయంలో బయటికి రావద్దన్నారు. గుమ్మడవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మధులిక ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది కొండరెడ్ల గ్రామమైన గోగులపూడిలో 119 మందికి మలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా ఇక్కడ కూడా ఎవరికీ మలేరియా నిర్ధారణ కాలేదు ఈ కార్యక్రమంలో అధికారి అజ్మీరా వెంకటేశ్వరరావు, హెచ్ఈఓ రాజు, హెచ్ఎస్ శ్రీనివాస్ , ఎం పి ఎస్ విజయ రెడ్డి, హెచ్ వి దుర్గమ్మ పలువురు ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్ లు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

# తాండ్ర వినోద్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించండి : పొనిశెట్టి వెంకటేశ్వర్లు





**పాల్వంచ, మే 10, ప్రజాజ్యోతి:**

ఖమ్మం బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఓటర్లను కోరారు. శుక్రవారం పాల్వంచలో ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ గెలుపును కాంక్షిస్తూ దమ్మపేట సెంటర్ లోని చిరు వ్యాపారులను పొనిశెట్టి వెంకటేశ్వర్లు కలిసి బీజేపీ పార్టీకి ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. అనంతరం శ్రీనగర్ కాలనీ లో ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాలోత్ ప్రశాంత్ నాయక్, నందిగం వెంకటరమణ, విజయ్, నరేందర్, రాంబాబు, కమురుద్దీన్, రాధ, మౌనిక, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీవి మోసపూరిత హామీలు



**అశ్వారావుపేట, మే 10, ప్రజాజ్యోతి:**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఎలా అయితే మోస పూరిత హామీలను ప్రజలకు ఇచ్చిందో మరోసారి అటువంటి మాటలే పార్లమెంట్ ఎన్నికల్లోను చెప్తుందని వాటిని నమ్మి ప్రజలు మోసపోవద్దని అశ్వా రావుపేట ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి అన్నారు. మండలంలోని బచ్చు వారిగూడెం జెట్టివారి గూడెం ,నందిపాడు తదితర గ్రామపంచాయతీ లలో ఉపాధి హామీ పనిచేస్తున్న సుమారు 400మంది కూలీలను కలిసిన ఎంపీపీ బృందం టిఆర్ఎస్ పార్టీ తరఫున ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న నామా నాగేశ్వ రరావు ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన రైతు భరోసా, మహిళ లకు 2500, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి అనేక పథకా ల్లో ఘోరంగా విఫలమైందన్నారు. మళ్లీ మోసపూరిత హామీలను ఇస్తున్నారని ప్రజలు అవగాహనతో వాటిని గుర్తించి మెల గాలన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు బీఆర్ఎస్ ఏర్పడిందని వారి పక్షాన నిరంతరం పోరాటం చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు సీనియర్ నాయకులు మందపాటి రాజమో హన్ రెడ్డి, తాడేపల్లి రవి, కాసాని చంద్రమోహన్, డా. భూక్యా ప్రసాద్, అంకత మల్లికార్జునరావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థికి తెలంగాణ సిటీజన్స్ ఫోరమ్ మద్దతు



**ఇల్లందు, మే 10, ప్రజాజ్యోతి:**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మహబూబాబాద్ యంపి అభ్యర్థి పోరిక బల రాం నాయక్ కు తెలంగాణ సిటీజన్స్ ఫోరమ్ పూర్తిగా మద్దతు తెలుపు తున్నట్లు ఖమ్మం కన్వీనర్ ఎన్. కృష్ణ మోహన్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి శాలువాతో సన్మానించారు. ఎన్. కృష్ణ మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షనర్ల సమస్యలపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసేందుకు అంగీకరించారన్నారు. 317 జిఓ బాధితులకు న్యాయం, పెండింగ్ డిఏల విడుదల, ఆరోగ్య కార్డుల సక్రమ అమలు, బకాయిల చెల్లింపు, 398 స్పెషల్ టీచర్లకు ఇంక్రిమెంట్ తదితర సమస్యలపై సానుకూలంగా స్పందించేలా ప్రయత్నిస్తానని మంత్రి ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిసిఎఫ్ ఖమ్మం బాధ్యులు దామోదర్ రెడ్డి, చంద్రశేఖర్, తాటి శ్రీనివాస్, కొండలరావు, సీతారామయ్య తదితరు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఓటర్ అవేర్నెస్ కార్యక్రమం




**పాల్వంచ, మే 10, ప్రజాజ్యోతి:**

పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఓటర్ అవేర్నెస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ నెల 13న జరగనున్న లోక్ సభ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అధ్యాపకులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై. చిన్నప్పయ్య అధ్యక్షత వహించగా.. ముఖ్యఅతిథిగా పాల్వంచ మండల పరిషత్ అధికారి విజయ భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఎంతో పవిత్రమైనదని, ఓటును అమ్ముకోరాదని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులను తప్పక ఓటేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి. విజయ్ కుమార్, ఎంపీఓ నారాయణ, పంచాయతీ సెక్రటరీ బి. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.